సాక్షి
కరీంనగర్
ఆదివారం । 22 । అక్టోబర్ । 2023

మార్కెట్లో సందడి..

కరీంనగర్‌కల్చరల్/విద్యానగర్(కరీంనగర్): ఆడబిడ్డల వేడుక... అడవిపూల అల్లిక.. తెలంగాణకు ప్రతీక.. ఉయ్యాల పాటలమాలిక.. బతుకమ్మ పండుగ చివరి అంకానికి చేరింది. పితృఅమావాస్య రోజు ఎంగిలిపూలతో మొదలైన పండుగను రోజొక్క తీరు బతుకమ్మతో ఆడబిడ్డలు ఆడిపాడారు. తొమ్మిదోరోజైన ఆదివారం సద్దుల సంబురానికి సిద్ధమయ్యారు. పండగ సందర్భంగా జిల్లాలోని మార్కెట్లు వివిధ రకాల పూలతో కిక్కిరిసిపోగా.. ధరలు ఆకాశాన్ని అంటాయి. ఏడాదికోసారి వచ్చే బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలికేందుకు రకరకాల పూలు, రంగులు కొనుగోలు చేస్తున్నారు ప్రజలు.



శనివారం సాయంత్రం బతుకమ్మ సామగ్రి కొనుగోలుకు జనాలతో కిక్కిరిసిన కరీంనగర్ మార్కెట్

న్యూస్‌రీల్

హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్, సీపీ



పుష్పగుచ్ఛం అందిస్తున్న కలెక్టర్, సీపీ

కరీంనగర్‌క్రైం: హైకోర్టు జడ్జి జస్టిస్ విజయసేన్ రెడ్డి శనివారం కరీంనగర్ వచ్చారు. ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో కలెక్టర్ బి.గోపి, సీపీ సుబ్బారాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

పీపీల సమావేశం



సమావేశంలో పాల్గొన్న పీపీలు

కరీంనగర్‌క్రైం: తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆదేశాల మేరకు శనివారం ఉమ్మడి జిల్లావ్యాప్త పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వింజమూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లాకోర్టులో సమీక్ష నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతీనెల మొదటి శనివారం పోలీసు అధికారులతో నిర్వహించే సమావేశాల్లో క్రిమినల్ కేసుల నమోదు నుంచి దర్యాప్తు చివరిదశ వరకు పూర్తి అవగాహన కలిగించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో నియమావళి, చట్టాలపై అవగాహన కలిగిఉండి అధికారులకు సలహాలు,సూచనలు అందించాలని సూచించారు. క్రిమినల్ కేసులు విచారణకు వచ్చే ముందు ప్రాసిక్యూటర్లు వాటిపై పూర్తి ఆవగాహన కలిగి ఉండాలని, నిందితులకు శిక్ష పడేలా దృష్టి సారించాలని పేర్కొన్నారు. వేములవాడ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ ఎన్నికల నియమావళి గురించి వివరించారు. పీపీ జంగిలి మల్లికార్జున్, స్పెషల్ పీపీ బాలత్రిపురసుందరి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నర్సింగారావు, తుముకి పవన్‌కుమార్, ఆరెల్లి రాములు, జూలూరి శ్రీరాములు, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్, కాసారం మల్లేశం, శరత్, వేముల లక్ష్మీప్రసాద్, జ్యోతిరెడ్డి, సీనియర్ ఏపీపీ వసంత పాల్గొన్నారు.

ముగిసిన ఓపెన్ చదరంగం పోటీలు



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

కరీంనగర్‌స్పోర్ట్స్: విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో గాంధీరోడ్‌లోని వైశ్యభవన్‌లో గత ఐదురోజులుగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఓపెన్ చెస్ పోటీలు శనివారం ముగిశాయి. విజేతలకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కన్నకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, పోటీల కన్వీనర్ ఏ.రాజేంద్ర ప్రసాద్, విశ్వనాథ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎర్రమట్టి తరలింపుపై నిరసన



పంచాయతీ కార్యాలయం వద్ద వాహనాలు

చొప్పదండి: మండలంలోని వెదురుగట్ట శివారు గుట్ట నుంచి ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో గ్రామం నుంచి జేసీబీ ద్వారా ఎర్రమట్టిని తవ్వుతూ ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇతర గ్రామాలకు, పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వ భూముల్లోని ఎర్రమట్టిని తవ్వుతున్నా, ఇతర భూముల్లో అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని వాపోయారు. జేసీబీ, టిప్పర్, ట్రాక్టర్లను గ్రామ పంచాయతీకి తరలించి నిరసన తెలిపారు. అధికారులు స్పందించి గత కొన్నేళ్లుగా ఎర్రమట్టి అక్రమ దందా నిర్వహిస్తున్న వారిపై పీడీయాక్టు నమోదు చేసి గ్రామంలోని ప్రకృతి వనరులను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణాలకు మట్టిని తరలిస్తున్నామని చెప్పి రాత్రి వేళల్లో వందల ట్రిప్పుల ఎర్ర మట్టిని గ్రామం బయటకు తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.

ఇన్నాళ్లూ ఓ లెక్క.. ఇప్పుడో లెక్క!

పొలిటికల్ హీట్

- ఉమ్మడి జిల్లాలో జోరు పెంచిన పార్టీలు
- కేసీఆర్, కేటీఆర్ సభలతో బీఆర్ఎస్‌లో జోష్
- రాజ్‌నాథ్‌తో కమలంలో, రాహుల్ పర్యటనతో హస్తం పార్టీల్లో దూకుడు
- దసరా తర్వాత ఊపందుకోనున్న ప్రచారం

సాక్షిప్రతినిధి,కరీంనగర్:

అసెంబ్లీ పోరు నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పొలిటికల్ హీట్ పెరి గింది. వివిధ పార్టీల అగ్రనేతల రాకతో రాజకీయ సందడి నెలకొంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శ్రేణుల్లో నూతనోత్తేజం నింపేలా ఆయా పార్టీల ముఖ్య నాయకులు సభలతో ఎన్నికల శంఖారావం పూరించారు. గత ఆదివారానికి(అమావాస్య) ముందు మంచి రోజులు లేవు. దీంతో ప్రచార రథాలు సిద్ధమైనా బయటకు తీయలేదు. అడపాదడపా గ్రామాలకు వెళ్లడం మినహా సీరియస్‌గా ఎన్నికల ప్రచారానికి అభ్యర్థులు శ్రీకారం చు ట్టలేదు. ఈ నెల 15 నుంచి మంచి రోజులు ప్రారంభమవడం, ఆరోజు నుంచే అగ్రనేతల పర్యటనలతో పల్లె, పట్టణం అనే తేడా లేకుండా గల్లీల్లో డప్పుచప్పుళ్లతో, బతుకమ్మలు, బోనాలు, బైక్ ర్యాలీలతో ప్రచార స్పీడ్ పెంచారు. అన్ని పార్టీల అభ్యర్థులు ఇన్నాళ్లూ ఒక లెక్క.. ఇప్పుడు మరో లెక్క అన్నట్లుగా తమదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తున్న దరిమిలా.. కారు పార్టీ బీఆర్ఎస్ ప్రచారంలో రెండడుగులు ముందే ఉంది. బీజేపీ, హస్తం పార్టీలు దసరా తర్వాత మరింత దూకుడుగా వెళ్లనున్నాయి.

కారుకు కంచుకోట..

అందరి కంటే ముందే అభ్యర్థుల ప్రకటన, బీఫాంలు అందజేసిన కారు పార్టీ ప్రచారంలో టాప్‌గేర్‌లో దూసుకుపోతోంది. దీనికితోడు నియోజకవర్గాలకు ఇన్‌చార్జులను నియమించింది. ఉద్యమ కాలం నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కారుకు కంచుకోట. ఈసారి పాత 12 స్థానాలతోపాటు చాలా కాలంగా ఊరిస్తున్న 13వ స్థానం కూడా దక్కించుకోవాలన్న ఫార్ములాతో ముందుకు సాగుతోంది. ఈసారి సీఎం కేసీఆర్ తొలి బహిరంగ సభను హుస్నాబాద్ కేంద్రంగా నిర్వహించి, ఎన్నికల శంఖారావం పూరించారు. ఆ తర్వాత మంత్రి కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్లలోనూ ఆయన బహిరంగ సభలో పాల్గొన్నారు. వచ్చే నెల మొదటి వారంలో సీఎం సభలను ధర్మపురి, కోరుట్ల, పెద్దపల్లి, మంథనిల్లో నిర్వహించేందుకు ప్లాన్ చేశారు. ఇక బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రామగుండం, పెద్దపల్లి, కరీంనగర్‌లలో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభతో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు.

కాంగ్రెస్ రెండో జాబితాపై ఉత్కంఠ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 అసెంబ్లీ స్థానాలకుగానూ కాంగ్రెస్ ఇప్పటికే ఆరుగురు అభ్యర్థులను ప్రకటించింది. రెండో జాబితాపై ఉత్కంఠ నెలకొంది. గత గురువారం మొదటిరోజు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మంథని, పెద్దపల్లి, కరీంనగర్‌లో రోడ్ షో, బహిరంగ సభ, పాదయాత్ర ద్వారా పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపారు. విజయభేరి యాత్రలో భాగంగా రెండో రోజు జగిత్యాల, కోరుట్ల కార్నర్ మీటింగ్‌లో ఆరు గ్యారెంటీలను వివరించారు. మిగిలిన ఏడు స్థానాలకూ అభ్యర్థులను ప్రకటిస్తే.. కాంగ్రెస్ ప్రచారం మరింత ఊపందుకోనుంది.

బీజేపీ నాయకులు బిజీబిజీ

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థుల ప్రకటన, ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రధాని మోదీ రెండు సభల్లో పాల్గొన్ని, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హుజూరాబాద్ కేంద్రంగా ఉమ్మడి జిల్లాలో బీజేపీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు సమయం దగ్గర పడుతుండటంతో కావాల్సిన సరంజామా సమకూర్చుకునే పనిలో బీజేపీ నాయకులు బిజీబిజీగా గడుపుతున్నారు.



మొదటి విడతలో ముగ్గురికి చాన్స్!



కందుల సంధ్యారాణి

- పుట్టిన తేదీ : 09.06.1984
- విద్యార్హతలు: డిగ్రీ
- స్వస్థలం: లింగాపూర్, మండలం: అంతర్గాం.
- రెండు పర్యాయాలు ఎంపీటీసీ సభ్యురాలు
- 2008లో రామగుండం ఎంపీపీ
- 2014లో రామగుండం జెడ్పీటీసీ సభ్యురాలు
- ప్రస్తుతం పాలకుర్తి జెడ్పీటీసీ సభ్యురాలు
- సామాజికవర్గం : బీసీ (పెరిక)



రాణీరుద్రమరెడ్డి

- పుట్టిన తేదీ: 25.04.1980
- విద్యార్హతలు: ఎంసీఏ, ఎంసీజే
- స్వస్థలం: నర్సంపేట, వరంగల్ జిల్లా
- తల్లిదండ్రులు: ప్రతాపరెడ్డి, జయశ్రీ
- అనుభవం: జర్నలిస్ట్, బీజేపీ అధికార ప్రతినిధి
- అదనపు సమాచారం: తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. వాగ్ధాటిలో మేటి.
- సామాజికవర్గం ఓసీ(రెడ్డి)



భోగ శ్రావణి

- పుట్టిన తేదీ: 24.08.1991
- విద్యార్హతలు: బీడీఎస్
- స్వస్థలం: జగిత్యాల
- అనుభవం: జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు
- అదనపు సమాచారం: ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా కొనసాగుతున్నారు.
- సామాజికవర్గం : బీసీ (పద్మశాలి)

- బీజేపీ అభ్యర్థుల ఖరారు
- ఉమ్మడి జిల్లా నుంచి మహిళలకు పెద్దపీట

సాక్షి ప్రతినిధి, కరీంనగర్:

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే కమలదళం జాబితా ఎట్టకేలకు విడుదలైంది. ఓవైపు బీఆర్ఎస్ తన అభ్యర్థులను ప్రకటించి, బీఫాంలు కూడా ఇచ్చేసి, ప్రచారంలో ముందంజలో ఉన్న వేళ.. బీజేపీ కాస్త ఆలస్యంగానైనా కొందరు అభ్యర్థుల జాబితాను వెల్లడించింది. ఉమ్మడి జిల్లాకు సంబంధించి తొలుత సిరిసిల్ల, రామగుండం, జగిత్యాల స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఈ స్థానాలకు పోటీ పడుతున్న ముగ్గురు అభ్యర్థులు మహిళలే కావడం విశేషం. రామగుండం నుంచి కందుల సంధ్యారాణి, జగిత్యాల నుంచి భోగ శ్రావణి, సిరిసిల్ల నుంచి రాణీ రుద్రమ పేర్లను అధిష్టానం ఖరారు చేసింది. వీరందరికీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి శనివారం రాత్రి ఫోన్ చేసి తెలిపారు. ప్రచారం ప్రారంభించుకోవాలన్నారు.

బండి, ఈటలకు కన్‌ఫర్మ్!

కరీంనగర్ నుంచి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ల అభ్యర్థిత్వం లాంఛనమే. కోరుట్ల నుంచి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, వేములవాడ నుంచి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు కుమారుడు చెన్నమనేని వికాస్‌బాబు పోటీకి ఆసక్తి చూపిస్తున్నా.. ఇంకా పార్టీ ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. ఇక, ఇటీవల పార్టీలో చేరి టికెట్ ఆశిస్తున్న మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, గతంలో పోటీ చేసిన ఓడిన మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభలకు పార్టీ పచ్చజెండా ఊపాల్సి ఉంది. అయితే, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి అసంతృప్తులు వస్తారని పార్టీ అభ్యర్థుల జాబితా ఇంకా పూర్తి స్థాయిలో ఖరారు చేయలేదని సమాచారం. బీజేపీ నుంచి పాత కరీంనగర్ జిల్లాలో టికెట్ ఆశిస్తున్న ఆరెపల్లి మోహన్, కందుల సంధ్యారాణి, భోగ శ్రావణి, బొడిగె శోభలు ఒకప్పుడు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారే. అదే తరహాలో కాంగ్రెస్ అసంతృప్తులు కూడా వస్తారేమోనని కమలనాథులు ఎదురుచూస్తున్నారని తెలిసింది.

అమ్మవారి సేవలో 'గంగుల'

నగరంలో అమ్మవారి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. కార్ఖానాగడ్డ ప్రాంతంలో ఏర్పాటుచేసిన అమ్మవారిని మంత్రి గంగుల కమలాకర్ శనివారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పల్లకి సేవలో పాల్గొన్నారు. 33వ డివిజన్‌లో అమ్మవారికి మేయర్ సునీల్‌రావు పూజలు చేసి, పల్లకి సేవలో పాల్గొన్నారు.

–కరీంనగర్‌కల్చరల్



పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి

- సీపీ ఎల్.సుబ్బారాయుడు



అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ గోపి, డీఐజీ రమేశ్‌నాయుడు, సీపీ సుబ్బారాయుడు

కరీంనగర్‌క్రైం: సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులుబాసిన పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని సీపీ ఎల్.సుబ్బారాయుడు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) సందర్భంగా శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో స్మృతి పరేడ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ బి.గోపి, రాజన్న జోన్ డీఐజీ కె.రమేశ్‌నాయుడు హాజరయ్యారు. సీపీ మాట్లాడుతూ.. పోలీసు అమరవీరులు అందించిన స్ఫూర్తితో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామని తెలిపారు. వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 47 మంది పోలీసులు అసాంఘిక శక్తులపై జరిపిన పోరులో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. 2022 అక్టోబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు 1 వరకు దేశవ్యాప్తంగా ప్రాణాలర్పించిన 189 మంది పోలీసుల పేర్లను అడిషనల్ డీసీపీ(పరిపాలన) సి.రాజు చదివి వినిపించారు. అమరవీరుల స్మారక స్తూపం వద్ద అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబసభ్యులు నివాళి అర్పించారు. అమరుల కుటుంబాలకు జ్ఞాపికలు అందజేశారు. అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ(శాంతిభద్రతలు), ఏసీపీలు నరేందర్, కరుణాకర్‌రావు, జీవన్ రెడ్డి, కాశయ్య, మాధవి, శ్రీనివాస్, విజయ్‌కుమార్, ప్రతాప్, సర్వర్, వేణుగోపాల్, ఎస్బీఐ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసం పక్కా కార్యాచరణ

- డబ్బు, బంగారం సీజ్ చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదు
- కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం
- వీసీలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



ర్యాండమైజేషన్ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి బి.గోపి

కరీంనగర్ అర్బన్: అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీసీలో మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా 24 గంటల వ్యవధిలో తీసుకున్న చర్యలపై లిఖిత పూర్వక సమాధానం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో, వీడియోలను పరిశీలించి ఎంసీఎంసీ ధ్రువీకరించాలని తెలిపారు. తనిఖీల్లో సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుందనే అంశాలను తెలియజేస్తూ రసీదు తప్పనిసరిగా అందించాలని అన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు రూ.10 లక్షల కన్నా తక్కువైతే వెంటనే జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌సెల్‌కు అప్పగించాలని, ఎక్కువ సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. ఓటరు స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రానికి చేరుకున్న కేంద్ర బలగాలను విస్తృతంగా ఉపయోగించాలని అన్నా రు. వీసీలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.గోపి, సీపీ ఎల్.సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఇన్‌చార్జి డీఆర్వో పవన్ కుమార్, ఆర్డీవోలు కుందారపు మహేశ్వర్, సోలిపేట రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల తరలింపు

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు కేటాయించిన ఈవీఎంల తరలింపునకు ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి పేర్కొన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుంచి పంపిణీ కేంద్రాలకు ఈవీఎం, సీయూ, వీవీప్యాట్ తరలింపు ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 20న కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసుకోగా శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓటింగ్ యంత్రాలు సిద్ధం చేసుకోవడం జరిగిందని వివరించారు. హుజూరాబాద్ జూనియర్ కళాశాల, చొప్పదండి, కరీంనగర్‌లకు చెందినవి ఎస్సారార్ కళాశాల, మానకొండూర్‌వి ఉజ్వలపార్క్ వద్ద గల పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసుకున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తరలించి భద్రపరచడం జరుగుతుందని, తరువాత రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

'సద్దుల'కు బల్దియా ఏర్పాట్లు

- రూ.2 కోట్లు కేటాయింపు
- 21 చోట్ల నిమజ్జనం పాయింట్లు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

కరీంనగర్ కార్పొరేషన్ : తెలంగాణ ప్రజల అతిపెద్ద పండుగ సద్దుల బతుకమ్మకు నగరంలో బల్దియా ఏర్పాట్లు చేపట్టింది. నగరంలోని 60 డివిజన్‌లలో సద్దుల బతుకమ్మతో పాటు నగరవ్యాప్తంగా 21 చోట్ల నిమజ్జనం పాయింట్లు ఏర్పాటు చేసింది. పండుగ ఏర్పాట్ల కోసం ఇప్పటికే సుమారు రూ.2 కోట్లు కేటాయించారు. ప్రతి డివిజన్‌కు రూ.50 వేలకు తక్కువ కాకుండా కేటాయించగా, ఆ నిధులతో రోడ్లపై గుంతలు పూడ్చడం, పాయింట్ల వద్ద పిచ్చిమొక్కలు తొలగించి చదును చేయడంతో పాటు లైటింగ్ అమర్చారు. అవసరమైన చోట ప్యాచ్ వర్క్ కూడా చేశారు. నిమజ్జనం పాయింట్ల వద్ద ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రతీ పాయింట్ వద్ద ముగ్గురు చొప్పున గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. 21 పాయింట్ల వద్ద 63 మంది గజ ఈతగాళ్లు ఉంటారు. బతుకమ్మ, దసర పండుగల సందర్భంగా నగరంలోని పది ప్రధాన కూడళ్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. దసరాకు రావణ దహన కార్యక్రమానికి అంబేడ్కర్ స్టేడియం, మహాత్మానగర్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఇబ్బందులు తలెత్తకుండా

నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేయర్ యాదగిరి సునీల్‌రావు, కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ తెలిపారు. శనివారం నగరంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. పలు బతుకమ్మ పాయింట్లను సందర్శించి చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. నగరంలో గతం కన్నా మరింత మెరుగ్గా సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేశామన్నారు. రూ.2 కోట్లతో 60 డివిజన్లలో గుర్తించిన బతుకమ్మ పాయింట్లతో పాటు 21చోట్ల నిమజ్జనం పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

నిమజ్జన పాయింట్లు ఇవే..

మానేరు వాగు, పద్మనగర్, చింతకుంట, వేదభవన్, గౌతమినగర్ వాటర్ ట్యాంక్, గౌతమినగర్ పీజీ కాలేజీ, మానకొండూర్ చెరువు, రామచంద్రాపూర్‌కాలనీ డ్యాంకట్ట, శ్రీనగర్‌కాలనీ డ్యాంకట్ట, సప్తగిరి కాలనీ డ్యాంకట్ట, మార్కండేయనగర్, కొత్తపల్లి చెరువు, రేకుర్తి చెరువు, గార్లకుంట కిసాన్‌నగర్, వల్లంపహాడ్ చెరువు, తీగలగుట్టపల్లి కెనాల్, సీతారాంపూర్ సాయిబాబా ఆలయం, ఆరెపల్లి ఈద్గా, ఆరెపల్లి మాలకుంట, అలుగునూరు మానేరువాగు, ఒకటవ డివిజన్ ఓపెన్ వెల్స్ వద్ద బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు.

క్లుప్తంగా

'ఇంకా అంటరానివారిగానే చూస్తున్నరు'



మాట్లాడుతున్న వంశీ

విద్యానగర్(కరీంనగర్): స్వాతంత్య్రం వచ్చి 70 ఏళ్లు దాటినా దళితులను ఇంకా అంటరాని వారిగానే చూస్తున్నారని దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం వంశీ ఆరోపించారు. శనివారం కరీంనగర్‌లో నిర్వహించిన సంఘం ఉమ్మడి జిల్లా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఆయా పార్టీల తీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు. నాయకులు లంకదాసరి తిరుపతి, కల్లెపెల్లి అంజయ్య, దీకొండ లక్ష్మీరాజం, సుంకపాక మహేశ్, జి.సురేశ్ పాల్గొన్నారు.

యువతికి తీవ్ర గాయాలు

మానకొండూర్: మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. హనుమకొండకు చెందిన సౌమ్య శ్రీ ఓ ఆస్పత్రిలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తోంది. శనివారం రాత్రి కరీంనగర్‌లో ఓ శుభకార్యం ఉండగా ఫొటో ఆల్బమ్ తీసుకొని, జమ్మికుంటకు చెందిన ప్రవీణ్‌తో కలిసి బైక్‌పై బయలుదేరింది. మానకొండూర్ మండల కేంద్రానికి చేరుకోగానే కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సౌమ్య శ్రీ రోడ్డుపై పడగా రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రవీణ్‌కు ఎలాంటి గాయాలు కాలేదు.

ఫోన్‌కు బదులు మట్టి ప్రమిదలు



మట్టి ప్రమిదలతో బాధితుడు

ఫెర్టిలైజర్ సిటీ(రామగుండం): రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురి కాలనీకి చెందిన కల్లేపల్లి రవి ఫేస్‌బుక్‌లో రూ.1,520కు సామ్‌సంగ్ మొబైల్ బుక్ చేశాడు. కానీ, శుక్రవారం వచ్చిన పార్శిల్‌ను కొరియర్ బాయ్ ముందే ఓపెన్ చేసి చూడగా అందులో ఫోన్‌కు బదులు మట్టి ప్రమిదలు ఉన్నాయి. దీంతో నష్టపోయామని భావించిన బాధితుడు శనివారం ఎన్టీపీసీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

ఇసుక క్వారీలపై ఫిర్యాదు

మంథని: జాతీయ హరిత ట్రిబ్యునల్ మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల పరిధిలో ఇసుక క్వారీలు నిర్వహిస్తున్నారని టీపీసీసీ ఎలక్షన్ కో–ఆర్డినేషన్ కమిటీ సభ్యుడు శశిభూషణ్ కాచే ఆరోపించారు. దీనిపై శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఇసుక క్వారీల నుంచి వచ్చే ధనాన్ని అధికార పార్టీ ఎన్నికలకు ఉపయోగిస్తుందన్నారు.

ఎన్టీపీసీ రామగుండంలో వరుస చోరీలు

- తాళం వేసిన ఇళ్లు గుల్లచేసిన దొంగలు
- భారీగా ఆభరణాలు అపహరించారని అంచనా
- యజమానులు వస్తేనే పూర్తి విషయాలు వెలుగులోకి
- రంగంలోకి దిగిన ఎస్సై జీవన్
- ఆధారాలు సేకరిస్తున్న ఫింగర్ ప్రింట్ బృందం



చిందరవందరగా ఆభరణాల బాక్స్‌లు



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం, ఎస్సై జీవన్

జ్యోతినగర్(రామగుండం): పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని ఐదు నివాసాల్లో శుక్రవారం రాత్రి వరుస చోరీలు జరిగాయి. బి–9 బ్లాక్ 209లోని నజీమా బేగం, 193లోని బీహెచ్ఈఎల్ ఉద్యోగి మధుకర్, 147లోని ప్యాట్రిక్, 145లోని రోజమ్మ, 109లోని సుల్తానాల క్వార్టర్ల తాళాలు పగుల గొట్టిన దొంగలు.. విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరించినట్లు సమాచారం. నలుగురు ఉపాధ్యాయులు, బీహెచ్ఈఎల్‌కు చెందిన ఒకరు దసరా పండుగ సెలవులు రావడంతో తమ ఇళ్లకు తాళాలు వేసి స్వస్థలాలకు వెళ్లిపోయారు. దీనిని అదనుగా తీసుకున్న దొంగలు.. తమ పనికానిచ్చేశారు. నజీమా బేగం ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని శనివారం చూసిన స్థానికులు.. ఆమెకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమీపంలోని తమ బంధువును తన ఇంటికి పంపించింది. దీంతో ఇంటి తాళాలు పగులగొట్టి కనిపించాయి. ఈమేరకు ఎన్టీపీసీ ఎస్సై జీవన్‌కు సమాచారం అందించారు. ఎస్సై తన సిబ్బందితోపాటు ఫింగర్ ప్రింట్ బృందంతో ఘటనా స్థలాలు పరిశీలించారు. వేలిముద్రలు సేకరించారు. ఇళ్ల యజమానులు తమ స్వస్థలాలకు వెళ్లడంతో చోరీకి గురైన సొత్తు, ఆభరణాల వివరాలు పూర్తిగా తెలియ రావడం లేదని ఎస్సై వివరించారు.

బహుజనులపై బీజేపీది కపట ప్రేమ

- 4న ప్రజా గర్జన బహిరంగ సభకు రండి
- ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం



మాట్లాడుతున్న గజ్జెల కాంతం

కరీంనగర్: నూటికి 80 శాతం ఉన్న బహుజనులపై బీజేపీది కపట ప్రేమ అని, మనువాద ఎజెండాను అమలు చేయడమే ఆ పార్టీ లక్ష్యమని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం ఆరోపించారు. శనివారం కరీంనగర్‌లోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కుల గణన చేయలేకపోయిందన్నారు. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదని, చట్ట సభల్లో బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్ల అమలు అంశాన్ని అటకెక్కించారని మండిపడ్డారు. దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతోందన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేకుండా బహుజనులంతా ఏకం కావాలని సూచించారు. దేశంలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో నవంబర్ 4న ప్రజా గర్జన పేరుతో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాలు, కులా సంఘాల నాయకులు, ప్రజలు హాజరై, విజయవంతం చేయాలని కోరారు. నాయకులు కలర్ సత్తన్న, సుక్రుద్దీన్, జీఎస్ ఆనంద్, గొడిశాల రమేశ్‌గౌడ్, బషీర్ పటేల్, సయ్యద్ అఫీజ్, అంజయ్య, సలీం మౌలానా, ఎండీ.తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

దసరా లక్కీడ్రా.. బహుమతిగా మందుబాటిళ్లు



నర్సింగాపూర్‌లో వెలసిన కూపన్

వీణవంక(హుజూరాబాద్): మందుబాబులకు దసరా బంపర్ ఆఫర్.. రూ.100 చెల్లించండి. అదృష్టముంటే రూ.2వేల విలువైన మద్యం బాటిల్ సొంతం చేసుకోండి.. అంటూ లక్కీ డ్రా పేరిట మందుబాబులకు ఎరవేస్తున్నారు కొందరు. ఈ ఘటన వీణవంక మండలం నర్సింగపూర్‌లో చోటుచేసుకోగా.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దసరా సందర్భంగా ఓ లక్కీ డ్రాకు తెరలేపాడు. రూ.100 చెల్లిస్తే.. లక్కీ డ్రా ద్వారా మొదటి బహుమతిగా రూ.2వేల విలువైన మద్యం బాటిల్, రెండో బహుమతిగా రూ.1400 విలువైన మద్యం బాటిల్, మూడో బహుమతిగా రూ.1000 విలువైన మద్యం బాటిల్, నాలుగో బహుమతిగా రెండు బీర్లు ఇస్తామని ఆఫర్ చేశాడు. దీంతో ఆశపడి.. ఇప్పటివరకు 34 మంది కూపన్లు తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా ఇలాంటి లక్కీ డ్రాలు నడపడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చే స్తున్నారు. లక్కీ డ్రా పేరుతో మందుబాటిళ్లు అందిస్తామని ఆఫర్ చేయడం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విషయమై ఎస్సై ఆసిఫ్‌ను వివరణ కోరగా.. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున దీనిపై సమగ్ర విచారణ జరిపి నిర్వాహకులపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

కండక్టర్ నిజాయితీ అభినందనీయం



బంగారు నగలు అందిస్తున్న డీఎం తదితరులు

జగిత్యాలటౌన్: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న రూ.8లక్షల విలువైన ఆభరణాల బ్యాగును ప్రయాణికురాలికి అప్పగించిన కండక్టర్ వాణి నిజాయితీని డిపో మేనేజర్ వెంకటనర్సప్ప కొనియాడారు. శుక్రవారం రాత్రి పెద్దపల్లి నుంచి జగిత్యాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికురాలు నగల బ్యాగును మరిచిపోయింది. బస్సులో దొరికిన బ్యాగులో విలువైన నగలను గుర్తించిన కండక్టర్ వాణి జగిత్యాల డిపో మేనేజర్‌కు అప్పగించి తన గొప్పతనాన్ని చాటుకుంది. శనివారం ఉదయం డిపో మేనేజర్ ఆధ్వర్యంలో నగలున్న బ్యాగును ప్రయాణికురాలికి అప్పగించారు. ఈ సందర్భంగా డీఎం కండక్టర్ నిజాయితీని అభినందించారు. భద్రత, భరోసాకు ఆర్టీసీ పెట్టింది పేరని మరోసారి రుజువయ్యిందన్నారు. ప్రయాణికురాలు మాట్లాడుతూ, తన నగలు దొరక్కపోతే తమ ఇంట్లో దసరా పండుగ ఉండేదికాదని ఆవేదనగా చెప్పారు. కండక్టర్ వాణి, డ్రైవర్ తిరుపతికి ధన్యవాదాలు తెలిపారు.

సహకార సంఘాల ఉద్యోగుల ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న ఉద్యోగులు

సారంగాపూర్(జగిత్యాల): రుణమాఫీ తీరుపై స్పష్టత లేకపోవడంతో సంఘాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని, తమపై రైతులు, సంఘంలోని పలువురు సభ్యులు ఆరోపణలు చేస్తున్నారని, రుణమాఫీపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సహకార సంఘాల అధికారులు శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వివరాలు.. ఇటీవల బీర్‌పూర్ సహకార సంఘంతో పాటు, జిల్లాలోని పలు సహకార సంఘాల్లో రుణమాఫీ అమలైన రైతులకు పలు సాంకేతిక కారణాలతో డబ్బు జమ కాలేదు. దీనిపై రైతులకు స్పష్టత లేకపోవడంతో సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై పలు ఆరోపణలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 2018 నుంచి ఏయే రైతుకు ఏ బ్యాంకులో ఎంత మాఫీ అయింది అన్న విషయం రుణ మాఫీ జాబితాలో స్పష్టంగా లేకపోవడంతో సంఘంలో వివిధ హో దాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై రైతులు, సంఘాల సభ్యులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆరోపణలు చేయడంతో తమకు ఉద్యోగం చేయడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. రుణమాఫీ విధి విధానాలపై వ్యవసాయశాఖ, సంబంధిత బ్యాంకు, సహకార సంఘాలు ఉమ్మడిగా రైతులకు అవగాహన కల్పించేలా గ్రామాల్లో సదస్సులు నిర్వహించడంతో పాటు, రుణమాఫీ అయిన రైతుల జా బితాను అందించాలని, రుణమాఫీ కాని రైతుల జా బితా కూడా ప్రకటించేలా చర్యలు తీసుకోవా లని, దీనిపై సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, బీర్‌పూర్ సహకార సంఘం సీ ఈవో అయ్యోరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

కోరుట్లరూరల్: కోరుట్ల పట్టణంలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో రూ.4.5 లక్షలు పట్టుకున్నారు. నంది చౌరస్తా వద్ద ఎస్‌ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహించిన తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.4.5లక్షలు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్(జగిత్యాల): వాహన తనిఖీల్లో భాగంగా మండలంలోని పోచంపేట గ్రామ శివారులో శనివారం మధ్యాహ్నం పోలీసులు రూ.4.30 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. ఏపీ 15 టీఏ 2599 నంబరు గల ఆటోను తనిఖీ చేయగా పోచంపేటకు చెందిన శీలం లలిత వద్ద రూ.4.30 లక్షలు పట్టుబడ్డాయి. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో వాటిని స్వాధీ నం చేసుకుని ఎఫ్ఎస్‌టీ టీం ఇన్‌చార్జి శ్రీధర్‌కు అప్పగించగా సీజ్ చేసినట్లు తెలిపారు.

రాయపట్నం వద్ద..

ధర్మపురి: మండలంలోని రాయపట్నం చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో ఆధారాలు లేని రూ.2,53,700 నగదు పట్టుబడినట్లు సీఐ రమణామూర్తి తెలిపారు. పట్టుకున్న నగదును అధికారులకు అప్పగించారు. ఎస్సైలు దత్తాత్రి, రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో..

మెట్‌పల్లి(కోరుట్ల): పట్టణంలోని వెంకట్రావ్‌పేట వద్ద శనివారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి కారులో రూ.75వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ చిరంజీవి తెలిపారు.

గొల్లపల్లిలో..

గొల్లపల్లి(ధర్మపురి): మండల కేంద్రంలో శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా నగదు పట్టుకున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. వివరాలు.. ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.52వేలు, రూ.85 వేలు మొత్తం 1.37 లక్షలు స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్ టీంకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఆ యువకుడి నేత్రాలు సజీవం



సిద్ధార్థరెడ్డి (ఫైల్)

రామగుండం: అంతర్గాం మండలంలోని పెద్దంపేటకు చెందిన బయ్యపు సిద్ధార్థరెడ్డి చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. హైదరాబాద్‌లోని రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంకు, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైద్య బృందం మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడి, అతని నేత్రాలను సేకరించారు. ఎంతో బాధలో ఉన్నప్పటికీ మృతుడి నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చిన అతని మేనమామ గుడి మాధవరెడ్డి, సోదరుడు రాకేశ్‌రెడ్డి, బంధువులు శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డిలను వైద్యులు అభినందించారు.

రాళ్లపేట పెద్దమ్మ ఆలయంలో చోరీ

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని రాళ్లపేటలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు గుడి తాళాలు పగులగొట్టి అమ్మవారి హుండీని ధ్వంసం చేశారు. హుండీలోని డబ్బులు వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన షేక్ గోరెమియా, సయ్యద్ గోరీబీ కిరాణషాపులలో చొరబడి రూ.5వేల నగదు, కిరాణ సామగ్రి ఎత్తుకెళ్లారు. తంగళ్లపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఆటో డ్రైవర్‌పై దాడి

సారంగాపూర్(జగిత్యాల): మండలంలోని కొల్వాయి వద్ద ఆటో డ్రైవర్‌పై నలుగురు దాడి చేసినట్లు ఎస్సై గౌతంపవార్ తెలిపారు. జగిత్యాలకు చెందిన మహ్మద్ ముత్తేఖాన్ ప్రయాణికులను తీసుకొని మండలంలోని మంగెళలో దింపి తిరిగి వెళ్తుండగా కొల్వాయి వద్ద నలుగురు అడ్డుకుని దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా దాడికి పాల్పడినవారంతా మైనర్లుగా తెలుస్తోంది.

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

పెగడపల్లి(ధర్మపురి): మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన గాలిపల్లి లక్ష్మీనర్సమ్మ (85) చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై సతీశ్ వివరాల ప్రకారం.. వయోభారం, అనారోగ్య సమస్యలు భరించలేక శుక్రవారం మధ్యాహ్నం లక్ష్మీనర్సమ్మ తన ఇంట్లో ఒంటిపై కిరోసిన్ చల్లుకుని నిప్పంటించుకుంది. తీవ్ర గాయాలైన ఆమెను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతిచెందింది. మృతురాలి కుమారుడు లక్ష్మీకాంతం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పుట్టిన రోజే అంత్యక్రియలు

- డెంగీతో బాలుడి మృతి
- రుద్రంగిలో విషాదం



అయాన్ (ఫైల్)

రుద్రంగి(వేములవాడ): రుద్రంగికి చెందిన ఇట్టవేణి సతీశ్, రాజేశ్వరి దంపతుల కుమారుడు ఇట్టవేణి అయాన్(3) డెంగీతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. బాలుడి పుట్టిన రోజు శనివారం నాడే అంత్యక్రియలు నిర్వహించడంతో కాలనీ శోకసంద్రంలో మునిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు. అయాన్ నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. వేములవాడలోని ఓ ప్రైవేటు పిల్లల ఆస్పత్రికి తీసుకెళ్లగా.. పరీక్షించిన వైద్యుడు రక్తకణాలు తగ్గాయని చికిత్స అందించారు. శుక్రవారం ఉదయం పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్ తరలించే క్రమంలో మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయాడు.

మిన్నంటిన రోదనలు

శుక్రవారం రాత్రి మృతిచెందిన అయాన్‌ది శనివారం పుట్టిన రోజు. ఆరోగ్యంగా ఉంటే పుట్టిన రోజు వేడుకలు ఎంతో సంబురంగా జరుపుకునేవాడు. డెంగీతో మృతిచెందడంతో పుట్టిన రోజు నాడే అంత్యక్రియలు నిర్వహించారు. పుట్టిన రోజునే నిన్ను పోగొట్టుకుంటున్నామా కొడుకా.. అంటు తల్లీదండ్రుల రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి.

అత్తాకోడళ్ల గొడవ.. మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



అభిలాష్ (ఫైల్)

సుల్తానాబాద్‌రూరల్: అత్తాకోడళ్ల గొడవతో మనస్తాపం చెందిన బీటెక్ విద్యార్థి పడాల అభిలాష్(20) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్సై విజేందర్, కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి పడాల రమేశ్–రేణుక దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇందులో పెద్దకుమారుడు అభిలాష్ కరీంనగర్‌లోని ఓ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు. ఇతడి తల్లి, నానమ్మ ఇంట్లో తరచూ గొడవపడుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం కూడా గొడవపడ్డారు. ఇంట్లో గొడవలు జరిగితే తమ పరువు పోతుందని ఇద్దరికీ చెప్పాడు. గొడవలు పెట్టుకోవద్దని సూచించాడు. అయినా, అత్తాకోడళ్లు ఇదేమీ పట్టించుకోలేదు. తీవ్రమనస్తాపం చెందిన అభిలాష్ తన ఇంటి సమీపంలో పత్తి చేనులోకి వెళ్లాడు. పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కుటుంబసభ్యులు తొలుత పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించడంతో కరీంనగర్‌లోని మరో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఎముకల వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

- సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బంగారి స్వామి



మాట్లాడుతున్న డాక్టర్ స్వామి

కరీంనగర్‌టౌన్: విద్యావంతుల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలని రెనె ఆస్పత్రి అధినేత, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బంగారి స్వామి అన్నారు. ప్రపంచ ఆస్టియోపోరోసిస్ లేదా బోలు ఎముకల వ్యాధి దినం సందర్భంగా శనివారం రెనె ఆస్పత్రి, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, నగర పౌరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. అనంతరం మాట్లాడుతూ.. ఎముకల పరిరక్షణకు కావాల్సిన విటమిన్–డి పొందడానికి ప్రతీరోజు ఉదయపు సూర్య కిరణాలు పడేలా ఎండలో అరగంట నడవడం, సూర్య నమస్కారాలు, యోగాసనాలు చేయడం జీవనశైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. 50 ఏళ్లు దాటినవారు ఎముకల వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. పురుషులతో పోలిస్తే మహిళలకే ఎముకల సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని పేర్కొన్నారు. సరైన పోషకాహారం తీసుకోవాలని, పొగాకు, మద్యం లాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఆస్పత్రి డైటీషియన్ స్ఫూర్తి, లయన్స్ క్లబ్ బాధ్యులు బుర్ర మధుసూదన్ రెడ్డి, మేకల అరవింద్‌రావు, సింహరాజు కోదండరామ్, నర్సింగరావు, ఇనుగుర్తి రమేశ్, పి.శ్రీహరి రెడ్డి, సీతారాంరెడ్డి, జగదీశ్వరాచారి, మేచినేని సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



ప్రియాంక



హేమలత

కరీంనగర్‌క్రైం: నగరంలోని పాతబజారులో నివాసం ఉండే ఓ యువతి అదృశ్యమైంది. వన్‌టౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. మానకొండూర్ మండలం కొండపల్కలకు చెందిన టి.ప్రియాంక(22) ఇంటర్ పూర్తిచేసింది. పాతబజారు ప్రాంతంలో స్నేహితులతో అద్దెకుంటూ స్థానికంగా ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తోంది. శుక్రవారం ఉదయం పని నిమిత్తం గదినుంచి బయటకు వెళ్లింది. రాత్రి తన స్నేహితురాలు రూంకు వచ్చిచూసేసరికి తాళం వేసి ఉండడంతో వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. పలుచోట్ల వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బిజిగిరి షరీఫ్‌లో మహిళ..

జమ్మికుంట(హుజూరాబాద్): జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన ఓ వివాహిత అదృశ్యమైంది. పట్టణ సీఐ బార్పటి రమేశ్ వివరాల ప్రకారం.. బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన పనగంటి హేమలతకు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం పోలపల్లి గ్రామానికి పనగంటి శ్రీరామ్‌తో ఏడేళ్లక్రితం వివాహమైంది. కొద్దిరోజులుగా దంపతులకు గొడవలు అవుతుండడంతో హేమలత పుట్టింటికి వచ్చింది. దసరా సందర్భంగా శుక్రవారం కొత్త దుస్తులు కొనుగోలు చేసేందుకు జమ్మికుంటకు తన ఇద్దరు పిల్లలు నైసీ, మణిదీప్‌ను తీసుకుని వెళ్లింది. రాత్రయినా ఇంటికి చేరలేదు. బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం రాత్రి హేమలత తండ్రి సారయ్య జమ్మికుంట పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేశ్ తెలిపారు.

బిల్లుల చెల్లింపులో వివాదం!

- అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య వాగ్వాదం

కోల్ సిటీ(రామగుండం): రామగుండం నగరపాలక సంస్థలో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వివాదంగా మారుతోంది. శనివారం కొందరు కాంట్రాక్టర్లు పెండింగ్ బిల్లుల కోసం అధికారుల ను నిలదీశారని, దీ ంతో అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య వాగ్వాదం జరిగిందని సమాచారం. దసరా పండుగ సందర్భంగానైనా పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని క మిషనర్‌కు ఇటీవల కాంట్రాక్టర్లు విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందించారని, అయితే, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తే బిల్లులు ఇచ్చేదిలేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కాంట్రాక్టర్లు ఆరోపించారు. కానీ, కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించారని బాధ/ తులు నిలదీశారు. బిల్లుల చెల్లింపుల్లో పారదర్శకత పాటించడం లేదంటూ ఓ కాంట్రాక్టర్ గత నెలలో ఏకంగా సీడీఎంఏ, కలెక్టర్లకు ఫిర్యాదు కూడా చేశారు. వివరాల కోసం సమాచార హక్కుచట్టం ద్వారా అధికారులకు విన్నవించారు. అయినా, నేటికీ సమాచారం ఇవ్వడం లేదని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. ఓచర్ బిల్లుల చెల్లింపులపైనే అధికారులు శ్రద్ధ చూపించడం అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు. మరోవైపు.. స్పందించిన కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్.. సుమారు రూ.9లక్షల వరకు పలువురు కాంట్రాక్టర్లకు సర్దుబాటు చేసినట్లు తెలిపారు. బిల్లుల చెల్లింపుల్లో అనుమానాలకు తావులేదని, నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేస్తున్నామని కమిషనర్ వెల్లడించారు.

సెల్‌ఫోన్లు అప్పగింత



ముస్తాబాద్(సిరిసిల్ల): వివిధ కారణాలతో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురు వ్యక్తులకు ఎస్సై శేఖర్ శనివారం సెల్‌ఫోన్లను అందజేశారు. ముస్తాబాద్‌కు చెందిన అరుట్ల రాజిరెడ్డి, సతీశ్, స్వామి తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోయిన మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని అప్పగించినట్లు తెలిపారు.

నేడు దుబాయ్‌లో బతుకమ్మ వేడుకలు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): దుబాయ్‌లో ఈటీసీఏ ఆధ్వర్యంలో స్థానిక అల్ అహ్లి స్పోర్ట్స్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈమేరకు శనివారం వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను అజ్మాన్‌లోని మైత్రీ ఫామ్స్‌లో ఆవిష్కరించారు. ఈ వేడుకలకు తెలంగాణకు చెందిన కళాకారులను ఆహ్వానించినట్లు ఈటీసీఏ అధ్యక్షుడు రాధారపు సత్యం తెలిపారు. అందమైన బతుకమ్మల పోటీ, బతుకమ్మ పాటల పోటీ, బాలికల కోసం సాంప్రదాయ వస్త్రాలంకరణ, కోలా టాలు.. వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

AUTOMOBILES
VEHICLE FOR SALE
టాటా 2518, 2020/2021 మోడల్ ఎసి కంటెయినర్ లారీలు అమ్మబడును. సంప్రదించండి. ఫోన్: 93921 21613 / 93462 22352 [B-786410]

EDUCATION
DIRECT FINAL YEAR
Discontinued (OR) Fail: Direct Final Year LLB, B.Tech, M.Tech, MBA, GNM, B.Sc, M.Sc అగ్రి/ నర్సింగ్, Ph.D (All). Cont: 7013038197, 8885404396. [W-189194]

REAL ESTATE
FLAT FOR SALE
కరీంనగర్ భగత్‌నగర్‌లో మెగా రెసిడెన్సీలో ఫ్లాట్ అమ్మబడును. కబోర్డ్స్, సీలింగ్, కర్టెన్స్, కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. సెల్: 7601073071 [K-1185660]
"0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

PLOT FOR SALE
HYD, బాలానగర్ మండలం ద్వారకామయి ఆఫీసర్స్ కాలనీలో 300 Sq. Yds ఓపెన్ ప్లాట్ WF, (45x60) పక్కాటైటిల్, LRS 6 నెలలు టైమ్. డైరెక్ట్ ఓనర్. ఫోన్ : 9441922102 [HA-1783]

SERVICES
OLD AGE HOME
సాయిశ్రీ వృద్ధుల సంరక్షణ కేంద్రం The Best Old Age Home in Karimnagar, Chaitanyapuri. సకల సదుపాయాలు, ఇంటిని మైమరిపించే ఆహ్లాదకర వాతావరణం, ఆప్యాయత అనురాగాల పొదరిల్లు. సంప్ర : 9030007954, 9959062666 [K-1185664]

WANTED
విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]
రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, బెడ్‌కేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 6281208600, 6281208656 [B-1068136]
ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 20K. Ph: 8977639662 / 8977639663 [H-189343]
పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788378]

www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classifieds, Advertisements Contact:
9951602933, 9951602824

'అందమైన' లక్ష్యం వైపు..



కలలు అందరూ కంటారు.. కానీ ఆ కలల్ని నిజం చేసుకోవడంలో అమితమైన సంతృప్తి ఉంటుంది. ఇతరులు వేసినబాటలో మనం నడువకుండా మనకంటూ ప్రత్యేకతను కన బర్చుకుంటూ అవరోధాలను అధిగమిస్తూ ముందుకు వెళ్తే కలిగే ఆనందం వేరేగా ఉం టుంది. ఆ దిశలోనే ప్రయాణిస్తూ తనను తాను వెతుక్కుంటూ ముందుకు వెళ్లిన యువతే నిషిత తిరునగరి. తళుకుల అం దాల ప్రపంచంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచుకుంది. అందమైన లక్ష్యంవైపు దూసుకుపోతోంది.

- మిస్ క్వీన్ ఆఫ్ ది వరల్డ్ ఇండియా -2023గా నిర్మల్ యువతి
- ఫ్యాషన్ రంగంపై అమితాసక్తితోనే అరుదైన ఘనత
- గతంలోనూ ఎన్నో టైటిల్స్ సొంతం..

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని ఈద్‌గాం కాలనీకి చెందిన తిరునగరి సరళ–మనోహరస్వామి దంప తుల కుమార్తె తిరునగరి నిషిత ఫ్యాషన్ రంగంపై మక్కువతో ఎదుగుతూ రెండు రోజులక్రితం మరో అరుదైన ఘనతను సాధించింది. ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన 'మిస్‌క్వీన్ ఆఫ్ వరల్డ్ ఇండియా -2023' పోటీల్లో రన్నరప్‌గా ప్రతిభను చాటింది. స్వల్ప తేడాతో విన్నర్ స్థానం చేజారినా రన్నరప్‌గా నిలవడంపై బంధుమిత్రులు, స్థానికులు, జిల్లా వాసులు అభినందిస్తున్నారు. అమ్మ సరళ గృహిణి కాగా, నాన్న విద్యుత్‌శాఖలో సీనియర్ లైన్ ఇన్‌స్పె క్టర్‌గా పనిచేస్తున్నారు.



అమ్మానాన్నలతో నిషిత

సాధించిన ఘనతలు..

- గతేడాది ముంబైలో నిర్వహించిన క్వీన్ ఆఫ్ వరల్డ్–2022 పోటీల్లో 'మిస్ ఫొటో జెనిక్ క్వీన్' టైటిల్ సొంతం చేసుకుంది.
- అదే సంవత్సరం జులైలో 'మిస్ ఇం డియా యూనైటెడ్ కాంటినెంట్స్–2022' నందు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించింది.
- జాతీయస్థాయిలో 'మిస్ యాక్టీవ్' గా ఎంపికైంది. 'మిస్ సోషల్ క్వీన్' గానూ టైటిల్ సొంతం చేసుకుంది.

ఫ్యాషన్ రంగంపై మక్కువతో..

బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన నిషిత ఫ్యాషన్ రంగంపై అమితమైన ఇష్టంతో, భవిష్య త్తుపై తనకున్న నమ్మకంతోనే ధైర్యంగా ఈ రంగం లో అడుగుపెట్టింది. తల్లిదండ్రులూ ప్రోత్సహిం చారు. ఆమె 18 రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది యువతులు ,మహిళలకు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ కోర్సును నేర్పిస్తుండడం గమనార్హం. కరాటే బ్లాక్‌బెల్ట్ కూడా పొంది ఉన్నారు. నిషితకు పాఠశాల స్థాయి నుంచే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలం టే ఆసక్తి. డిగ్రీ తర్వాత ఉద్యోగంలో చేరినా, సృ జనకు ఏమాత్రం ఆస్కారం లేని ఆ కొలువు తనకు సంతృప్తి నివ్వలేదు. తనకిష్టమైన మోడలింగ్ రం గంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని నిరంతరం పరితపించింది. అందుకే మోడలింగ్ రంగాన్ని కెరీర్ గా ఎంచుకుంది. కుటుంబసభ్యులు సైతం ప్రోత్స హించారు.

అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే...

ఫ్యాషన్ రంగంలో నిలదొక్కుకోవడం, మోడ లింగ్ రంగాన్ని కెరీర్‌గా ఎంచుకోవడం కాస్త సాహసంతో కూడుకున్నదే. అయినా అమ్మా నాన్నలు, సోదరుడు, కుటుంబసభ్యుల ప్రోత్సాహంతోనే ఈ రంగంలో ముందుకువెళ్తు న్నాను. రానున్న రోజుల్లో మిస్ వరల్డ్ టైటి ల్‌ను భారత్‌కు అందించాలన్నదే నా లక్ష్యం.

– తిరునగరి నిషిత, నిర్మల్

అంచెలంచెలుగా ఎదుగుతూ...

అందమైన లక్ష్యం కోసం ముంబై చేరిన నిషిత అక్కడ కోకోబెరి సంస్థలో మోడలింగ్, సెల్ఫ్ డిఫెన్స్, ఫ్యాషన్ టెక్నాలజీలో శిక్షణ పొందింది. రష్యాకు చెందిన అంతర్జాతీయ మోడల్ అలీసియా రౌత్ వద్ద ఫ్యాషన్ మెలకువలు నేర్చుకుంది. ఆ నైపు ణ్యంతోనే అందాల పోటీలు ఎక్కడ జరిగినా వాటి ల్లో పాల్గొంటూ ప్రతిభను కనబర్చుతోంది.

సామాజిక సేవలోనూ తనదైన పాత్ర..

నిషిత సామాజిక సేవలోనూ తనదైన శైలిలో విభిన్న పాత్ర పోషిస్తోంది. ప్రాజెక్టు స్ఫూర్తి పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను కూడా ఏర్పాటు చేసింది. దీని ద్వారా మహిళలు, యువతుల్లో ఆత్మరక్షణ నైపుణ్యా లను పెంపొందించేందుకు తనవంతు కృషి చేస్తోం ది. ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ ఇస్తోంది.

ఎస్సీ వర్గీకరణపై వైఖరి స్పష్టం చేయాలి

- నవంబర్‌లో విశ్వరూప మహాసభ
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

మంచిర్యాలక్రైం: నవంబర్ 30న జరిగే ఎన్నికలకు ముందే ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరి స్పష్టం చేయాలని, పార్లమెంటు శీతాకాలపు సమావేశాల్లో తేల్చాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాం డ్ చేశారు. శనివారం మంచిర్యాలలో ఆయన విలేక రులతో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బిల్లులు అన్నింటికీ ఆమోదం లభించిందని, శీతాకాలం సమావేశాల్లో ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాం డ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. ఎస్సీ వర్గీకర ణకు మద్దతుగా గళం విప్పే వారికే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. నవంబర్ మొదటి వారం లో హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాస భను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణపై తేల్చనిపక్షంలో మాదిగల విశ్వరూప మహాసభలో తమ బలం చూపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్, పట్టణ ఇన్‌చార్జి సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గొడిశల దశరథం, మల్లేష్, శంకర్, సుగు ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అడెల్లి మహాపోచమ్మ అమ్మవారు



గంగనీళ్ల మహాజాతర

- బందోబస్తు నడుమ గోదావరికి అమ్మవారి ఆభరణాలు
- నేడు అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి ఆభరణాల అలంకరణ, జాతర
- వేలాదిగా తరలిరానున్న భక్తులు



అడెల్లి ఆలయం నుంచి అమ్మవారి ఆభరణాలను పవిత్రగోదావరి నదికి తరలిస్తున్న భక్తులు

సారంగపూర్: భక్తుల ఇలవేల్పు అయిన శ్రీఅడెల్లి మహాపోచమ్మ గంగనీళ్ల జాతర శనివారం ప్రారంభ మైంది. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు ఈవో రవికిష న్‌గౌడ్, ఆలయ సిబ్బంది అడెల్లి, సారంగాపూర్, కౌట్ల(బి), జామ్, ధని, మలక్ చించోలి, బీరవెల్లి, వంజర్, ప్యారమూర్ తదితర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆభరణా లు మూటకట్టారు. అనంతరం ఆలయం చుట్టూ ఐ దుసార్లు ప్రదక్షిణలు చేసి అమ్మవారి ఆభరణాలకు, మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేసి ఆనవాయితీ ప్రకారం అడెల్లి, కౌట్ల(బి) గ్రామాలకు చెందిన సేవ దారులు అమ్మవారి నగలను ఎత్తుకుని కాలినడకన దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామంలోని గోదావరి నదికి పయనమయ్యారు. వీరిని అనుస రిస్తూ భక్తులు గోదావరికి బయలుదేరారు.

గ్రామగ్రామానా హారతులతో స్వాగతం..

అమ్మవారి నగలు ఆయా గ్రామాల గుండా ఊరేగిం పుగా వెళ్తుండడంతో ఆయా గ్రామాలకు చెందిన మ హిళలు, భక్తులు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి నగల వెంట పోలీసులు, ఆలయ సిబ్బంది గోదావరి నదికి తరలివెళ్లారు. అమ్మవారి ఆభరణాల రక్షణకు నిర్మల్‌రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సారంగాపూర్ ఎస్సై కృష్ణసా గర్‌రెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తిరిగి మళ్లీ ఆదివారం ఉదయం సూర్యోదయానికి ముందే నగలశుద్ధి, పవిత్ర గోదావరి నదిలోని నీటి తో జలాభిషేకం అనంతరం ఇవే గ్రామాల మీదుగా సాయంత్రానికి ఆలయానికి నగలు, గంగాజలాలు చేరుకోవడంతో జాతర ముగియనుంది.

గడముంతల్లో గంగజలాలు ....

అమ్మవారి ఆభరణాల వెంట గోదావరి నదికి బయ ల్దేరి వెళ్లిన భక్తులంతా తమ వెంటతీసుకెళ్లిన గడ ముంతల్లో గంగానది జలాలను వెంటతీసుకుని వస్తారు. ఆ నీటితో ఇళ్లలో, పంటపొలాల్లో చల్లుకుం టారు. ఇలా చల్లడంతో పాడిపంటలు, పిల్లాపాప లు చల్లగా ఉంటారని భక్తుల విశ్వాసం. అలాగే ఆయా గ్రామాల్లో అమ్మవారికి భక్తులు సమర్పించే బంగారం (పసుపు)ను భక్తులు తమవెంట తీసు కుని వచ్చి ఇళ్లలో పూజలు నిర్వహిస్తారు. ఆదివారం జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఇబ్బం దులు కలుగకుండా ఆలయ ఇన్‌చార్జి ఈవో, దేవాదాయశాఖ నిర్మల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవికిషన్ గౌడ్, స్థానిక సర్పంచ్ సుచరిత, సారంగాపూర్ సర్పంచ్ సుజాత, ఎస్సై కృష్ణసాగర్ రెడ్డిల నేతృ త్వంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి జాతర ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



గంగనీళ్ల జాతరలో పాల్గొన్న వివిధ గ్రామాల భక్తులు

మహిళల కోసం 16 పోలింగ్ కేంద్రాలు

- యువత, దివ్యాంగులకు స్పెషల్ సెంటర్లు
- మోడల్ పోలింగ్ కేంద్రాలు
- మోడల్ పోలింగ్ స్టేషన్లు 20



పెద్దపల్లిరూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రా లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఎన్నికల సం ఘం నిర్ణయించింది. ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళలు, యువత, దివ్యాంగుల కోసం ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలతోపాటు మోడల్ పోలింగ్ సెంట్లు ఏర్పాటు చేసి పోలింగ్ శాతం పెం చేందుకు యత్నిస్తోంది. మహిళలు, యువత, దివ్యాంగులు అత్యధికంగా ఉన్నపోలింగ్ కేంద్రా లను గుర్తించి ప్రత్యేకంగా ముస్తాబు చేయను న్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని కూడా నియమించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారు లు తెలిపారు. గతఎన్నికల్లో తక్కువశాతం పోలింగ్ నమోదైన కేంద్రాలను గుర్తించి మోడల్ కేంద్రా లుగా తీర్చిదిద్దేందుకు కసరత్తు చేస్తున్నారు.

జిల్లాలో 837 పోలింగ్ కేంద్రాలు..

- జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,94,612 మంది ఓటర్లుండగా 837 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.
- ఇందులో పెద్దపల్లి సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తుండగా, మంథ నిలో 288, రామగుండంలో 259 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.

మహిళల కోసం..

- జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక పోలింగ్ స్టేష న్లను ఏర్పాటు చేసేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోంది. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు, మంథని, రామగుండం ని యో జకవర్గాల్లో ఐదేసి చొప్పున మహిళ కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఈ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బంది సహా అధికారులు కూడా మహిళలే ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

దివ్యాంగులకోసం ప్రత్యేకం..

- దివ్యాంగ ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యే కంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి అవసరమైన ప్రత్యేక వసతులన్నీ ఇందులో కల్పించేలా చర్య లు తీసుకోనున్నారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక్కో పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేక వసతులతో తీర్చిదిద్దనున్నారు.

ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఇలా..

అసెంబ్లీ	మోడల్	మహిళలు	యువత	దివ్యాంగులు
పెద్దపల్లి	06	06	01	01
రామగుండం	05	05	01	01
మంథని	09	05	01	01

యువ ఓటర్ల కోసం..

- యువఓటర్లను ఆకర్షించేలా పోలింగ్ కేంద్రా లను సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గాన్ని ఎంపిక చేసి ముస్తాబు చేయనున్నారు.

డీకేఐసీలో సమస్తం.. నిక్షిప్తం

- జిల్లా సమాచారం, పథకాలు, ప్రభుత్వ శాఖల వివరాలు అందుబాటులో..
- అభివృద్ధి పనులకు ఇవే ఆధారం
- కరీంనగర్ కలెక్టరేట్‌లో జ్ఞాన ఆవిష్కరణ కేంద్రం ఏర్పాటు



కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన డీకేఐసీ



వివరాలు పొందుపరుస్తున్న అధికారులు

కరీంనగర్ అర్బన్: ప్రతీ సమాచారం సాంకేతిక మేళ వింపుగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధునిక పరిజ్ఞానం వేళ్లానుకున్న తరుణంలో సమస్త సమాచారాన్ని నిక్షిప్తం చేస్తోంది. భౌగోళిక పరిస్థితులు, వనరులు, అభివృద్ధి పనుల ప్రగతి, పథకాలు, వివిధ శాఖల సమాచారం, గ్రామాలకు సంబంధించిన భూముల వివరాలు.. ఇలా ఏదైనా అందుబాటులోకి రానున్నాయి. జిల్లాల విభజనతో అధికారులను ప్రజల వద్దకు తీసుకువచ్చిన సర్కారు జిల్లా జ్ఞాన ఆవిష్కరణ కేంద్రాలకు(డీకే ఐసీలు) శ్రీకారం చుట్టింది. ఏ సమాచారమైనా తక్ష ణమే తెలుసుకునేందుకు ఆధునిక సాంకేతికతను జోడిస్తోంది. తద్వారా ఏయే ప్రాంతాలు అభివృ ద్ధిలో వెనుకంజలో ఉన్నాయో తెలుసుకొని, వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టేలా ప్రణాళిక రూపొందించనుం ది. ఇప్పటికే కరీంనగర్ కలెక్టరేట్‌లో జిల్లా జ్ఞాన ఆవిష్కరణ కేంద్రం ఏర్పాటు చేశారు.

సమస్యలు గుర్తిస్తూ.. పరిష్కార మార్గాలు

అన్ని రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వనరుల సద్వినియో గానికి సాంకేతికతను జోడిస్తోంది. డీకేఐసీలో జిల్లా సమగ్ర సమాచారాన్ని పొందుపరిచే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. గతంలో సేకరిం చిన సమగ్ర కుటుంబ సర్వే(ఎస్‌కేఎస్) వివరాలను నిక్షిప్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, అందులోని సాదకబాదకాలతోపాటు జిల్లాలో ఉన్న సమస్యలను గుర్తిస్తూ.. పరిష్కార మార్గాలు సూచిస్తున్నారు. సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొందిస్తున్నారు. ముఖ్యంగా వాతావరణ మార్పులపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి, విపత్తుల గురించి ప్రజలను ముందే హెచ్చ రిస్తున్నారు.

మూడు విభాగాల అనుసంధానం

జిల్లా జ్ఞాన ఆవిష్కరణ కేంద్రం మూడు విభాగాల అనుసంధానంతో విధులు నిర్వహిస్తోంది. ఒకటి తెలంగాణ స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెం టర్ (ట్రాక్), రెండోది తెలంగాణ స్టేట్ డెవలప్‌మెం ట్ అండ్ ప్లానింగ్ కమిటీ(టీఎస్‌డీపీసీ), మూడోది నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్(ఎన్‌ఐసీ). వీటితో ఈ సమగ్ర నివేదికలను తయారుచేసి, జిల్లా, రాష్ట్ర అధికార యంత్రాంగానికి అనుసంధానంగా ఉం టూ తాజా నివేదికలు అందిస్తోంది. ప్రణాళిక శాఖ నేతృత్వంలో కొనసాగుతుండగా నోడల్ అధికారిగా సీపీవో కొమురయ్య, ముగ్గురు అధికారులు పని చేస్తున్నారు. రీజినల్ సైంటిఫిక్ ఆఫీసర్(ఆర్ ఎస్‌వో), రీజినల్ కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్(ఆర్ సీవో), ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్లు ప్రధాన పాత్ర పోషిం చనున్నారు. వీరికి సహకారంగా యూనిసెఫ్ కన్స ల్టెంట్లు, ఇతర సంస్థలు ఉండనున్నాయి.

అనేక ప్రయోజనాలు

డీఏఐసీతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. గ్రామా ల్లో పాఠశాల భవనాలు, రోడ్లు, నీటి ట్యాంకులు, చేతిపంపులు, వివిధ ప్రభుత్వ ఆస్తులు, అభివృద్ధి పనులు, సహజ వనరుల వివరాలను సేకరించారు. మండలాలతోపాటు మున్సిపాలిటీల్లోనూ ఈ ప్రక్రియ చేపట్టారు. దీనివల్ల సమీప భవిష్యత్‌లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో అక్రమాలకు అడ్డుక ట్ట వేయడంతోపాటు వాస్తవాలు తెలుసుకునే వీలుంది.

విపణిలో విరులు..


పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు పలు ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం నిర్వహించుకుంటున్నారు. బతుకమ్మ కు ఉపయోగపడే తంగేడు, గునుగు, పట్టుకుచ్చు లు, బంతిపూలను శనివారం మధ్యాహ్నం నుం చి స్థానిక మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. పల్లెల నుంచి కూడా జనంపూల కోసం సిరిసిల్లకు రావడం కనిపించింది. – సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్నసిరిసిల్ల/సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి







చైన్ లాగడంతో ఆగిన దానాపూర్ రైలు



ఓదెల(పెద్దపల్లి): ఓ ప్రయాణికులు అకస్మాత్తు గా చైన్‌లాగడంతో దానాపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచిపోయింది. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి – గొల్లపల్లి రైల్వేగేట్ వద్ద శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. సికింద్రాబాద్ నుంచి దానాపూర్(కాశీ) వెళ్లే సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ శనివారం మధ్యాహ్న సమయంలో కాజీపేట – బల్లార్షా మధ్యలోని పొత్కపల్లి–గొల్లపల్లి గేట్‌వద్దకు రాగానే ఓ ప్రయాణికులు అకస్మాత్తుగా చైన్ లాగాడు. దీంతో రైలు ఒక్కసారిగా ఆగిపో యింది. ఏం జరిగిందో తెలియ ప్రయాణికు లు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సుమారు పావుగంటపాటు రైలు ఆగటంతో ఏం జరుగు తుందోనని భయాందోళనకు గురయ్యారు. ఆ తర్వాత తేరుకున్న లోకో పైలెట్లు.. బ్రేక్‌లకు సంబంధించిన గ్యాస్‌పైపులు సరిచేయడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే భవిష్యత్



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

- ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ

గోదావరిఖనిటౌన్: ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత లభిస్తేనే మాదిగజాతి భవిష్యత్ బాగుంటుందని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అన్నా రు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయకాల నీలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో శనివారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అగ్రవర్ణాల పార్టీ జెండాలు మోయడం ద్వారా దళితులకు ఒరిగేదే మీలేదన్నారు. వర్గీకరణ సాధించేంత వరకూ మాదిగలు పార్టీలకతీతంగా పోరాడాలని కోరారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, లేనిపక్షంలో తెలంగాణలో బీజేపీని అడ్రస్ లేకుండా చేస్తామని ఆయన హెచ్చ రించారు. మరో 20 రోజుల్లో హైదరాబాద్‌లో జరగ బోయే మాదిగల విశ్వరూపసభ భవిష్యత్‌ను మారు స్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రవికుమార్ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కలువల శరత్, మంథని సామ్యూల్, బచ్చల రజనీ కాంత్, ములుకల శ్రావణ్, కాసిపేట రాజయ్య, మంథని చందు, బాబు, ఈదునూరి కొమురయ్య, మడిపల్లి దశరథం, అంబాల రాజేందర్, తూర్పాటి సమ్మయ్య, గంధం రాములు పాల్గొన్నారు.